కర్నూలు | నంద్యాల
వార్త
5 సెప్టెంబర్ , 2024 గురువారం పేజీలు 4


# శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లు.. మూసివేత..!



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్04, ప్రభాతవార్త**
శ్రీశైలం డ్యాంకు వరద నీరు మరింత పోటేత్తడంతో ఆగస్టు 28వ తేదిన నాలుగు క్రస్ట్‌గేట్లను తెరచి జలశయం ఇంజనీర్లు సాగర్‌కు నీటి విడుదలను ప్రారంభించారు. ఈ నీటి విడుదల రమారమి ఎనిమిది రోజులపాటు నీటిని విడుదల కొనసాగింది. ఈక్రమంలోనే బుధవారం ఉదయం ఏనిమిది గంటల సమయం వరకు జలశయం నుండి దిగువకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఎగువ నుండి వచ్చిచేరు వరద నీరు తగ్గుముఖం పట్టడంతో అధికారులు జలశయం క్రస్ట్‌గేట్లను మూసివేశారు. ఈక్రమంలోనే శ్రీశైలం జలశయంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే గుండా 1,05,870 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 31,106 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 17,916 క్యూసెక్కుల నీరు మొత్తం 1,55,009 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది. అదే విధంగా ఇంజనీరు వచ్చిచేరుతన్న నీటిని గరిష్టస్థాయి నీటినిల్వలను మెయింటినేన్స్ చేయడం జరుగుతుంది. శ్రీశైలం డ్యాం నీటిమట్టం బుధువారం సాయంత్రం 6గంటల సమయానికి 883.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 209.1579 టియంసిలుగా ఉంది. శ్రీశైలం కుడిగట్టు విధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 31,298 క్యూసెక్కుల నీరు, ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో 37,116 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.

# సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలే.. పార్టీకి మూలస్థంబాలు

**మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**
పార్టీ సభ్యత వ్ం తీసుకున్న కార్యకర్తలే పార్టీకి మూలస్థంబాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు జిల్లాలో భారతీయ జనతాపార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని టీజీ వెంకటేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి, విట్టా రమేష్, నగరూరు రాఘవేంద్ర, వినూషరెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా కిందిస్థాయిలో కూడ నాయకులు చేయబోయే మంచి పనులు కూడ ప్రజల ముందుకు తీసుకువెళ్లాలి. మన ప్రాంతంలో కూడ మన పార్టీ బలపడాలి అంటే సభ్యత్వ నమోదు పెంచాలి. చురుకైన కార్యకర్తలను తయారుచేసుకోవాలి. ఈదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు ఈదేశం పట ్ల రుణపడి ఉండాలి. కొంతమంది వ్యక్తులు చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ను సమర్థిస్తు మాట్లాడుతుంటారు. కానీ అక్కడి వెల్లినా ఆ దేశాలు ఎటువంటి ఆశ్రమం ఇవ్వవు. దీనిని గమనించి ఆ వ్యక్తులు ఈదేశంపై అభిమానం పెంచుకొని దేశాభివృద్ధికి కృషిచేయాలి. జిల్లాలో బిజెపి సభ్యత్వం తీసుకోవడానికి చాల మంది ముందుకు వస్తున్నారు. ఇది చాల శుభపరిణామం. జిల్లాలో బిజెపి బలపడుతుందని అనడానికి ఇది ఒక సంకేతం. విజయవాడ నగరం వరదలతో అతలాకుతలం అవుతుంది. దీని నుంచి ప్రజలను రక్షించడానికి కూటమి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది.



# విద్యార్థుల జీవిత నావకు దిక్సూచి.. గురువు..!

- అజ్ఞానుల్లో జ్ఞానజ్యోతిని వెలిగించేది గురువులు..
- పిల్లల భవిష్యతును తీర్చి దిద్దడమే 'గురు'తర బాధ్యత..
- గురువులకే ఆదర్శ సుమమల్లి..సర్వేపల్లి..
- నేడు గురుపూజోత్సవం..(టీచర్సు డే)..



2లో

"ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు..సమాజ దేవాలయానికినిజమైన రక్షకుడు..ఆయనెవరో కాదు మనందరికి విద్యాబుద్ధులు నేర్పే గురువు.. మనకు తెలియని విషయాలను తెలియజేసే ప్రతీఒక్కరూ టీచర్లే..అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తరువాత స్థానం గురువులకే ఇచ్చారు.. అందుకే పెద్దలు మాతృదేవోభవ, పితృదేవోభవ.. ఆచార్య దేవోభవా అన్నారు.. పురుషులందు పుణ్యపురుషులు వేరయా అని వేమన చెప్పినట్లు.. గురువులందు ఉత్తమగురువులు వేరు.. కొందరు ఉపాధ్యాయులు దీన్ని నిజం చేస్తున్నారు.. చేసే వృత్తిలో సత్ఫలితాలు సాధిస్తూ..ఎంతో మందివిద్యార్థుల జీవితాలను బంగారుమయం చేస్తున్నారు..ఉపాధ్యాయ ఉద్యోగాన్ని వృత్తిలా కాకుండా..సేవా భావంతో పని చేస్తూ మన్ననలు పొందుతున్నారు"..



**కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
"అమ్మనాన్నలు ప్రాణం పోసిన దైవాలైతే..బతుకు పాఠాలు నేర్పే వ్యక్తి గురువు..విద్యార్థుల జీవిత నావకు విలువల దిక్సూచిగురువు.. అజ్ఞానుల్లో జ్ఞానజ్యోతిని వెలిగించి గమ్యాన్ని చేర్చేది గురువులు.. చీకటిలోఉండిపోయిన మన మేధస్సు న్ని సానపెట్టి ప్రపంచ శిఖరాన్ని అధిరోహించేలా విజ్ఞానాన్ని ప్రసాదించే వారు గురువులు.. విద్యార్థి ఎదుగుదలకు, మేధాశక్తిని పెంపొందించడానికి ఉపదేశిస్తాడు.. మనలోని మలినాల్ని తొలగించి మహా ప్రతిభావంతుల్ని చేయగల సమర్థుడు ఒకే ఒక్కడు గురువు..

# సబ్ కలెక్టర్‌గా భాద్యతలు చేపట్టిన.. మౌర్య భరద్వాజ్

**ఆదోని, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
ఆదోని డివిజన్ 3వ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్ బుధవారం ఉదయం 10గంటలకు సబ్ కలెక్టర్ చాంబర్ నందు భాద్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్‌సి 2022బ్యాచ్ ట్రైనింగ్ సంవత్సరం పాటు మసూరిలో పూర్తి చేసుకుని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్‌గా కడపలో నిర్వహించి మొదటి పోస్టింగ్‌గా ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్‌గా నియామకం అవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్ నిరక్షరాస్యత, వలసలు, సాగు, తాగునీటి సమస్యలను నివారించడానికి కృషి చేసి ప్రభుత్వం సూచించిన సూచికలలో ప్రణాళికలను అమలు చేసి ఆదోని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం డివిజన్‌లోని తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించి రెవెనూ ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో రెవెన్యూ సదస్సులు మరియు వందరోజుల ప్రణాళికలను ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని తహశీల్దార్లకు ఆదేశించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ప్రతి సెక్షన్‌ను పరిశీలించారు.



# భారీ వర్షాలకు నష్టపోయిన మొక్కజోన్న పంటను పరిశీలన

: డివిజన్ వ్యవసాయశాఖ అధికారితో వివరాలు తెలుసుకున్న కలెక్టర్
: త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాం



**ఆత్మకూరు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:**
భారీ వర్షాలకు నష్టపోయిన మొక్కజోన్న రైతులకు ప్రభుత్వం నుంచి అందించే పరి హారంను త్వరలోనే చెల్లించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి తెలిపారు. బుదవారం మండల పరిధిలోని కొత్తరా మాపురం, నల్ల కాల్వ, కరివేన గ్రామీణ ప్రాంతాలలో రైతులు సాగు చేసిన మొక్కజోన్న పంటను పరిశీలన చేశారు. ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ అధికారి ఆంజనేయను వివరాలు అడిగి తెలుసు కున్నారు.

• వివరాలు 2లో





# ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా



**కర్నూలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహ వినియోగదారులకు సబ్సిడితో సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా విజ ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ప్రధానమంత్రి సూర్యకర్ యోజన పథకం అమలుపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గృహ వినియోగదారులు తమ ఇళ్ళ పైకప్పుపై సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటుచేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చ న్నారు. ఒక కిలోవాట్ సామార్థ్యం కలిగిన సోలార్‌రూఫ్ టాప్ ఏర్పాటుకు 100 చదరపు అడుగుల స్థలం అవసరం అవుతుందన్నారు. ఈ యూనిట్ ద్వారా నెలకు 120 యూనిట్‌లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇందులో కోసం రూ.60 వేల నుండి రూ.70 వేలు ఖర్చు అవుతుందని ఇందులో సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెంట్స్ కింద రూ.30 వేలు సబ్సిడి లభిస్తుందని కలెక్టరు తెలిపారు. రూ.1000 బిల్లు వచ్చేవారికి సోలార్ ఏర్పాటు తరువాత కేవలం 338 రూపాయల బిల్లుమాత్రమే వస్తుందన్నారు. ఎన్టిసిపి ద్వారా ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటుపై కూడ దృష్టిపెట్టాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై వీటిని ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, చేపట్టాలని కలెక్టరు అధికారులను అదేశించారు. వెల్దుర్తి, ఉల్చాల, పంచలింగాల, గార్గేయపురం, పర్లా, సి బెలగల్ మండలాలను మోడల్ సోలార్ గ్రామాలుగా ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టరు అదేశించారు. సమావేశంలో నెడ్‌క్యాంపు డెవలప్‌మెంట్ అధికారి వీరేంద్రబాబు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ ఉమాపతి, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎల్‌డిఎం రామచంద్రారావు, డిపిఓ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వల్ల నష్టం వాటిల్లిన పంటల నివేదికను సిద్ధం చేయండి..!

- ఈక్రాప్ బుకింగ్ త్వరితగతిన పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాష
- విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలి



**తుగ్గలి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
మండలంలో అధిక వర్షాలకు నష్టం వాటిల్లిన పంటల నివేదికను తయారు చేసి పంపాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాష వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్, మండల అగ్రికల్చర్ అధికారి పవన్‌కుమార్‌లతో కలిసి వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆముదం, సజ్జ, కంది, టమోట పంట పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ స్వయాన రైతులతో పంట సాగు, సాగునకు అయ్యే పెట్టుబడి ఖర్చుల విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ఏఏ పంటలు ఎన్ని హెక్టార్లలో నష్టం వాటిల్లిందో వాటి పూర్తి వివరాలు అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ రైతులకు సూచించారు. వెళ్లేందుకు ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఫీడర్ చానల్ పనులను చేపట్టాలని ఏపిఓ రామకృష్ణకు కలెక్టర్ ఆదేశించారు.

**విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకెళ్లాలి.. :** తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా పరిశీలించారు. ముందుగా స్కౌట్స్ గౌరవ వందనంతో కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ హాస్టల్‌లో గదులను, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్‌ను, విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వసతి గృహంలో అందచేస్తున్న భోజన సదుపాయాలపై మనోజ్ అనే విద్యార్థిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. వసతి గృహాల్లో తక్కువ శాతం పురోగతి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి పాఠశాలలో బాగా చెప్పే ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిచే పాఠాలు వర్చువల్/నేరుగా వసతి గృహానికి వచ్చి అయిన వారితో భోదించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి మంచి మార్కులు సాధించాలని చదువును నిర్లక్ష్యం చేయకూడదని ఎటువంటి సందేహాలు ఉన్నా నేరుగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ రమేష్ కలెక్టర్‌కు విద్యార్థులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం అకాల వర్షాల కారణంగా తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో ఇళ్లు దెబ్బతిన్న ముగ్గురు నివాసితుల కుటుంబానికి రూ.4వేలు చొప్పున జిల్లా కలెక్టర్ నివాసితులకు పంపిణీ చేశారు. అలాగే బియ్యం, చక్కెర తదితర నిత్యావసర సరుకులు కూడా వారికి అందచేశారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, సాంఘీక సంక్షేమ శాఖ జెడి రంగలక్ష్మిదేవి, డిపిఓ నాగరాజు నాయుడు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్, అగ్రికల్చర్ అధికారి పవన్, తుగ్గలి తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ సావిత్రి, ఇంచార్ ్జ ఈఓఆర్‌డి గోపాల్, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఈ విజయ్‌కుమార్, సర్పంచ్ ఓబులేసు, ఎంపిపి ఎర్రనాగప్ప, విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవి, ఓబులేసు, డీలర్ సుంకన్నతో పాటు మరింత వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గవిగట్టులో గొర్రెల మందపై.. చిరుతపులి దాడి..!

## - 10గొర్రెలు మృతి

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
మండల పరిధిలోని గవిగట్టు సమీపంలో ఉన్న అడ్డగట్టు కొండలో చిరుతపులి గొర్రెల మందపై దాడిచేసి 10గొర్రెలను చంపిందని గొర్రెల కాపర్లు అయ్యప్ప, గాదిరెడ్డి, పెద్ద ఈరన్న, ఉలిగయ్య, మునిస్వామిలు బుధ వారం విలేకర్లకు తెలిపారు. చిరుతపులి గ్రామ కొండల్లో గత కొంతకాలంగా తిష్ట వేసి అవకాశం వచ్చినప్పుడు గొర్రెల మందపై దాడి చేసి చంపేస్తుందని ఈ విషయమై ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చిరుతపులిని బంధించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పగలు, రాత్రి కొండగుట్టలు తిరిగి గొర్రెలను పోషించుకుంటే చేతికొచ్చిన తర్వాత చిరుతపులి కాటేస్తుందని దీంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. చిరుతపులి సంచారంతో తమకు కంటి మీద కునుకు లేకుండ పోయిందని ఎప్పుడు ఎక్కడ గొర్రెల మందపై దాడి చేస్తుందోనని రాత్రంతా నిద్ర లేకుండా గొర్రెలను కాపాడుకోవాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుతపులి జాడను గుర్తించి, బంధించి తమకు న్యాయం చేయాలని గొర్రెల కాపర్లు విజ్ఞప్తి చేశారు. అలాగే చిరుతపులి దాడిలో మృతిచెందిన గొర్రెలకు తక్షణమే పరిహారం అందించాలని కోరారు.



# బిజినవేముల సర్పంచ్ తెదేపాలో చేరిక



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
నందికొట్కూరు మండల వైసీపీ అధ్యక్షుడు, బిజినవేముల సర్పంచ్ రవికుమార్ యాదవ్ బుధవారం నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియో జకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్యల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత వైసీపీ హయాంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉంటూ వైసీపీ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ గ్రామంలో మంచి పట్టు పెంచుకున్న రవికుమార్ యాదవ్ తన సన్నిహితులు, మిత్రులు, వైసీపీ నాయకులందరితో కలిసి మాండ్ర స్వగ్రామమైన అల్లూరు చేరుకుని వారి సమక్షంలో తెదేపాలో చేరారు. సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్లు లలిత్మ, మనోజ్ఞ, పద్మావతి, సరోజమ్మ, మహ్మద్‌రఫితో పాటు సర్పంచ్ వర్గంలో ఉన్న ప్రతి ఒక్కరూ, సుమారు 250 కుటుంబీకులు తెదేపాలో చేరారు. నందికొట్కూరు మండలంలో వైసీపీకి మంచి పట్టు ఉన్న బిజినవేముల గ్రామంలో దాదాపు వైసీపీ శ్రేణులంతా ఒక వర్గం మాండ్ర శివానందరెడ్డి వైపు, మరి కొందరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం వైసీపీ నాయకులంతా తేదేపాలో చేరుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర శివానందరెడ్డి సతీమణి మాండ్ర ఉమాదేవి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# వరద బాదితుల సహాయార్థం కోసం మీరు సైతంముందుకు రండి

**నంద్యాల, సెప్టెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి**



బంగాళాఖాతములో ఏర్పడిన అల్పపీడనము రాష్ట్రంలోని ప్రదాన నగరమైన విజయ వాడను జలవిజయవాడగా మార్చివేసింది. ఇందులో అక్కడివారు నిరాశ్రయులైనారని వారిని అదుకునేందుకు మీరు సైతము ముందుకురావాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మం త్రి బిసి జనార్దనరెడ్డి పిలుపు నిచ్చారు. తుఫాన్ కారణంగా విజయవాడ జలవాడ కావడము ముఖ్యమంత్రితో పాటు రోడ్డు భవనా వాఖ మంత్రి గత నాల్గు రోజుల నుండి నిద్రామారాలు మాని బాదితుల మద్యనే ఉంటు వారికి సపపర్యలు చేస్తున్నారు. మంగళవారమ ట్రాక్టరు నడపుతు బాదితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అహారాన్ని సరఫరా చేసిన మంత్రి బిసి బుదవారము 61వార్డులో బాదితుల ఇంటింటికి వెళ్లి వారి సంక్షేమ సమాచారములు తెలుసుకుంటు వారికి అహారము అందిస్తున్నారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతు విజయవాడ మొత్తం జలవాడ వాడగా మారిందని వారి కళ్లలు తుడువడానికి మీరు సైతము మందుకు రావాలని అయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎవరికి తోచిన సహాయం వారు అందించాలని కోరారు. స్వచ్చందముగి ఇక్కడకు చేరుకుని వారి కష్టాల్లో మాతో పాటు పాలుపంచుకోవాలని కోరారు.

# మూడు రోజుల్లో నిత్యావసర వస్తువుల కిట్లు అందజేస్తాం

- జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**
విజయవాడలో వరదల కారణంగా జలమయమైన ప్రాంతాలలోని బాధితుల సహాయార్థం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రెండు మూడు రోజుల్లో వారికి కావాల్సి న నిత్యావసర వస్తువుల కిట్లను అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నామని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్, నాగేశ్వర్‌యాదవ్ ఇతర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈవిషయాన్ని వెల్లడించారు. జిల్లాలోని మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్ల మెంటు సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు వరద సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా జిల్లా పార్టీ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గం నుండి 1000 వరకు కిట్లను అందజేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు యస్ ముంతాజ్, సత్రం రామకృష్ణుడు, యస్ నవీన్, సంజీవలక్ష్మి, పి రవికుమార్, పి హనుమంతరావు చౌదరి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



# తుంగభద్ర జలాశయం నుంచి 10 గేట్లు ఎత్తి దిగువకు..



**హాలహర్వి, సెప్టెంబర్04, ప్రభాతవార్త;**
ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి భారీగా వరదనీరు రావడంతో బుధవారం 10 గేట్లు దిగువకు ఎత్తి నీటిని విడుదల చేసినట్లు డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 44.364 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుందన్నారు. జలాశయం నుంచి 30.419 క్యూసెక్కుల నీరు దిగువ కాలువలకు విడుదల చేసినట్లు చెప్పారు. తుంగభద్ర జలాశయానికి పూర్తిస్థాయిల నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు అని డ్యాం అధికారులు తెలిపారు. గత నెలలో తుంగభద్ర జలాశయానికి 19వ గేటు కొట్టుకుపోవడంతో 35 టీఎంసీల నీరు దిగువ కాలువలకు విడుదల చేసిన విషయం విధితమే.

## విద్యార్థుల జీవిత నావకు దిక్సూచి.. గురువు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉన్నత స్థాయికి చేరిన ప్రతి వ్యక్తి వెనుక అటువంటి గురువులు ఖచ్చితంగా ఉంటారు..ఉద్యోగాన్ని వృత్తిగా కాకఒక గురుతర బాధ్యతగా నిర్వర్తించి వృత్తికే వన్నె తెచ్చిన ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారు.. విద్యా బోధనలో నిబద్ధతతోసామాజిక స్పృహతో ప్రభుత్వంచే ప్రశంశలు అందుకున్న వారు ఉన్నారు..అలాంటి గొప్ప వృత్తికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌చేసిన సేవలు ఎన్నో తరాలకు ఆదర్శనీయం..అందుకే ఆయన పుట్టిన రోజునే ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం"'..

**గురువు ప్రత్యక్ష దైవం:** గురువు అనే పదానికి ప్రత్యేకమైన అర్థం ఉంది..'గు' అంటే చీకటి తొలగించు అని అర్థం..అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు'రు' అంటే అక్షరం వెలుగును సూచిస్తుంది కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది..విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చి దిద్దడంలో గురువు కీలక పాత్ర పోషిస్తాడు..కావున గురువును ప్రత్యక్ష దైవంగా వర్ణిస్తారు..ప్రతి ఏటా సెప్టెంబరు 5వ తేదిన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు..ప్రతి అధ్యాపకుడు, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్‌లా ఉండాలని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని కలలు కంటారు.. ఈ కలలు సాకారం చేసుకున్న వారికి ఉత్తమ ఉపాధ్యా అవార్డులతో ప్రభుత్వం సత్కరిస్తోంది..

**విద్యార్థి–ఉపాధ్యాయుల సంబంధం బలోపేతం:** ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య ఈ సంబంధాన్ని మరింత బలపరుస్తుంది..అందుకే ఈ రోజు ప్రాముఖ్యతమరింత పెరుగుతుంది..ఈ రోజున విద్యార్థులు తమ ఉపాధ్యాయుల మాదిరి దుస్తులు ధరించి వారి స్థానంలో బోధిస్తారు.. తద్వారావారు ఉపాధ్యాయుల కష్టాలను తెలుసుకుంటారు.. ఈవిధంగా వారు తమ ఉపాధ్యాయుల నిజమైన ప్రాముఖ్యతను అర్థంచేసుకుంటారు..దీని వలన విద్యార్థుల క్షేమం కోసం ఎన్ని కష్టాలు పడాలో తెలుసుకుంటారు.. ఇవన్నీ విద్యార్థులకు టీచర్లుపట్ల గౌరవాన్ని పెంచుతాయి..ఇది కాకుండా, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆడే అనేక క్రీడలు, ఇతర కార్యకలాపాలుకూడా ఈ రోజున నిర్వహించబడుతాయి..ఇది వారి బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది.. కాబట్టి ఉపాధ్యాయ దినోత్సవం అనేది విద్యార్థి, ఉపాధ్యాయుల జీవితంలో చాలా ముఖ్యమైన రోజు.. ఉపాధ్యాయుల కృషికి, శ్రమకుప్రత్యేక గౌరవం లభించే రోజు ఇది..

## భారీ వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలన

**(మొదటి పేజీ తరువాయి ) :** అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెలుగోడు, కొత్తపల్లి, ఆత్మకూరు, పాములపాడు మండలాలో నష్టపోయిన పంటలను ప్రాథామిక అంచనాలతో నివేదికలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గుర్తు చేశారు. ఈ క్రాఫింగ్ బుకింగ్ ఆన్‌లైన్‌లో మొక్కజొన్న పంటను నమోదు చేసుకున్న ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 5వేల హెక్టారులలో మొక్కజొన్న పంట బారీ వర్షానికి నష్టపోయిన ప్రాథమిక అంచనాలు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారని అన్నారు. వ్యవసాయశాఖ డివిజన్‌పరిధిలో 13వేల ఎకరాలలో మొక్కజొన్న నష్టం వాటిలిన్నట్లు మీడియా ముందు తెలియజేశారు. 15వతేది లోపు నష్టపరిహార రైతుల జాబితాను తయారు చేసే విదంగా చొరవ తీసుకోవాలని వివరించారు. 11వ తేది రైతు భరోసా కేంద్రాలలో రైతుల వివరాలను అందుబాటులో పెట్టే విదంగా వ్యవసాయశాఖ అధికారులు ముందుకు వెళ్తారని అన్నారు. ఈనెల 18వతేది లోపు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విదంగా కసరత్తు ప్రారంభించామన్నారు. ఒక హెక్టారుకు రూ.12,500లు చెల్లించే విదంగా నివేదికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులు ఆధైర్య పడకుండా ప్రభుత్వం అందించే నష్టపరిహారంకు సిద్దంగా ఉండాలని సూచించారు. వరదరాజస్వామి ప్రాజెక్టు, సిద్ధాపురం లిప్టు ఇరిగేషన్ ద్వారా వచ్చేవరద నీటి ప్రవాహనికి ఈ పంటలు నీటి మునిగిన్నట్లు అధికార యంత్రాంగం గుర్తించిందని వివరించారు. వీరి వెంటా మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్దన్‌రెడ్డి, ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండలరావు, కరివేన గ్రామ టిడిపి యువనాయకులు దినకర్‌రావు, రెవెన్యూశాఖ, వ్యవసాయశాఖ అధికారులు పలు గ్రామీణ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల వ్యవస్థని పట్టించుకోవాలి...దేశాయ్ గురు

**నందవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో స్థానిక ఎమ్మిగనూరు నాగలదిన్నె రోడ్డు ప్రమాదకరంగా మారిందని స్థానిక ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తక్షణమే దానిని మరమ్మతు_లు చేపట్టాలని ఎమ్మెల్యే రోడ్డు రవాణాశాఖ అధికారులకు అదేశాలు జారీచేశారని తెలుగుదేశం పార్టీ సీనియర్



నాయకుడు దేశాయ్ గుర్రాజారావు అన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా సమాచారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో వెళ్లె ప్రయాణికులకు ఎదురు వస్తున్న భారీ వాహానాల రాకపోకల సమయంలో రోడ్డుపై నిల్వ ఉండే మురుగునీరు ప్రయాణికులపైపడి చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈవిషయం ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం నందు తెలిపిన వెంటనే ఎమ్మెల్యే చొరవచూపించి రోడ్డు రవాణాశాఖాధికారి వారం రోజుల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. తమ స్వార్థం కోసం అధికారంలోకి వచ్చిన కొందరి నాయకులను చుశాం కానీ ప్రస్తుత సమాజంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన ఏకైక నాయకుడు బివి అని దేశాయ్ గురురాజ్ కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, కె శివ, వడ్డె గోపాలు, సలీం, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరన్నగట్టు చేపల చెరువు వేలం

**వెల్దుర్తి, సెప్టెంబర్4,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని వీరన్నగట్టు చెరువుకు సంబంధించి చేపల వేలంపాటలు ఈనెల5న గురువారం కర్నూలు రేంజ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని కర్నూలు ఫారెస్టు డిప్యూటీ రేంజర్ అధికారి జి.విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనేవారు కర్నూలుకు వెళ్లాలని అధికారులు సూచించారు.

## జక్కుల విజయకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్4, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న జక్కుల విజయ అనే ఉపాధ్యాయురాలుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది. ఈ మేరకు ఆమె సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా మొదటిసారి కొలిమిగుండ్ల మండలంలోని బెలుంశింగవరం గ్రామంలో, అవుకు మండలంలోని ఎం ఉప్పలపాడు గ్రామాల్లో పనిచేసిన తరువాత బనగానపల్లె మండలంలోని మీరాపురం, యనకండ్ల గ్రామాల్లో విధులు నిర్వహించారు. జిల్లాస్థాయి అవార్డుకు ఆమె ఎంపిక కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి వారికి తెలియజేశారు. జక్కుల విజయ ప్రభుత్వ పాఠశాలలోనే పనిచేస్తూనే పాఠశాల అభివృద్ధికి దాతల నుండి విరాళాలు సేకరించి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పుస్తకాల సంచులు, దుస్తులు అందించేవారు. ఇంతేకాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛభారత్, నీరు–చెట్టు, జన్మభూమి– మా ఊరు కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం, చేతి సంచుల వాడకాన్ని తెలియజేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. అలాగే సంచులను పంపిణీ చేశారు. వైద్యశిబిరాలు, ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేసేవారు. అలాగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులతో కలిసి పాల్గొనడంతోపాటు విద్యార్థుల పురోభివృద్ధి కొరకు ఉపాధ్యాయుల కొరతను అధిగమించుటకు విద్యా వలంటీర్లను కూడా ఉపాధ్యాయుల సహకారంతో నాలుగు సంవత్సరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు కథల పుస్తకాలు, కథల కార్డులను సరళ విద్యకు కావాల్సినటువంటి పుస్తకాలు అందించేవారు. అలాగే పేద విద్యార్థులకు దుస్తులు కూడా సమకూర్చేవారు. అదే విధంగా విద్యార్థులకు ఐసీటీ ద్వారా విద్యను అందించేవారు. తాను ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేవారు. అంతేకాకుండా విద్యార్థులకు ప్రతి రోజు యోగా, ధ్యానం లాంటి వాటి పై అవగాహన కల్పించేవారు. ఈ మేరకు సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జక్కుల విజయ పురస్కారాన్ని అందుకోనున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక లలిత సుందరేశ్వరస్వామి దేవస్థానం నందు గత పది రోజులుగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్యాశీస్సులతో త్రైత సిద్ధాంతం హిందు జ్ఞానవేదిక సభ్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పది రోజులుగా పూజలు నిర్వహించి బుధవారం రోజు శ్రీకృష్ణ భగవానుడి పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి హాజరై పల్లకిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవం జరగడం చాలా సంతోషంగా ఉందని, మన సాంప్రదాయం ప్రకారం ఈ పండుగ చేయడం చాలా ఆనందంగా ఉందని ఇలా ప్రతి సంవత్సరం ఈ పండుగ జరుపుకోవాలని కోరుకుటున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారు పల్లకిలో పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల టీడీపీ నాయకులు అందె రాము, త్రైత సిద్ధాంత సభ్యులు సంజీవబాబు, హరికృష్ణ, అందె అశోక్, నవీన్ కుమార్, ఉపేంద్ర, అనిల్‌కుమార్ తదితర త్రైత సిద్ధాంత సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సర్వోన్నతాధికారి 2024 సంవత్సరానికిగాను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోబోతున్న కొలిమిగుండ్ల మండలానికి



చెందిన బెలుం ప్రధానోపాధ్యాయులు కె.ప్రసాదరావు, చింతలాయిపల్లె స్కూల్ అసిస్టెంట్ ఎస్.విజయప్రసన్న, అంకిరెడ్డిపల్లె స్కూల్ అసిస్టెంట్ యల్ల సుబ్బయ్య, కొలిమిగుండ్ల స్కూల్ అసిస్టెంట్ ఎస్.బాలనరసింహారెడ్డిలను ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై.వి.ఎస్.నారాయణరెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎం.సుంకన్న, బాలమద్దిలేటి, రాముల నాయక్, కె.వి.రమణయ్య, వెంకటేష్ నాయక్, ప్రసాదరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**– కోడుమూరు సి.ఐ తబ్రేజ్**

**గూడూరు,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేది నుంచి ప్రారంభమయ్యే శ్రీ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోడుమూరు సి.ఐ తబ్రేజ్ తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హిందు,ముస్లీంలకు చెందిన పెద్దలతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ మూడు రాజుల పాటు జరిగే ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, పట్టణంలో ప్రతిష్టించే వినాయకుల కమిటీ నిర్వాహకులు తప్పని సరిగి అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ పండుగను అన్ని వర్గాల ప్రజలంతా సోదరాబావంతో ఉండి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎక్కడా కూడా అల్లర్లు జరుగకూడదని, ఉత్సవాలకు అవాంతరాలు కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు రోజుల తరువాల శ్రీ వినాయక నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్.ఐ తిమ్మయ్యలు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యం పట్టివేత

**నందికొట్కూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అల్లూరు కె.సి.కెనాల్ మీద వాహానాలను తనిఖీ చేస్తుండగా నందికొట్కూరుకు చెందిన ఈడిగ బాస్కర్‌గౌడ్ అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్నట్లుగా ఎస్సై తిరుపాలు తెలిపారు. బుధవారం జరిగిన తనిఖీలలో హెచ్‌ఎఫ్ డీలక్స్ బండిలో 20 కోటర్ బాటిల్స్ మెక్‌డోల్స్ కంపెనీకి సంభంధించిన ఆప్ బాటిల్స్ 10 మెక్డోల్స్ బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నట్లుగా ఎస్సై తెలిపారు.



## విద్యుత్ వయర్లు సప్లయ్ చేసి పల్లెలో విద్యుత్‌ను పునరుద్దించండి

**: మండల సర్వసభ్యసమావేషంలో యంపిపి రమాదేవి**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 4,ప్రబాతవార్త :** వర్షాకాలం అయిందుకు గ్రామాల్లో విద్యుత్ స క్రమంగా ఉండటము లేదిన కనీసము విదు్యత్ వయరు అయిన సరఫరా చేసి పల్లెను కష్టాల నుండి కాపాడాలి యంపిపి బీమిరెడ్డి రమాదేవి కోరారు.బుదవారము కోవెలకుంట్ల మండల సర్వసభ్యసమావేషము మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి బీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన ఉదయం 11గంటలకు నిర్వహించారు .ఇందులో అజెండాప్రకారము అదికారులు తమ శాఖల పనితీరును



వివరించాలని యంపిడిఓ సయ్యద్‌ఉన్నీసా కోరగా విద్యుత్‌పై చర్చకు రాగా సంబందిత ఎఈ రాంమోహన్ అ శాఖ పనితీరు వివరిస్తుండగా యంపిపి కలుగ చేసుకుని మీ శాఖ తరుపున కనీసము వయరు సరఫరా చేసి పల్లెలో విద్యుత్‌ను పునరుద్ద్ంచాలని కోరారు. అమడాల సర్పంచు మద్దిలేటి కులుగ జేసుకుని మీ గ్రామంలో బిసి కాలనాలో రెండు సంవత్సరాల నుండి విద్యుత్ స్థంబాలు పాతాని కోరుతున్నాము కాఇన అదికారులు స్పందించక పోవడముతో కాలనీ అందకారములో ఉందని అన్నారు. దానికి స్పందించిన ఎఈ రాంమోహన్‌మాట్లాడుతు గ్రామ పంచాయతీ తరుపున కావల్సిన వాటికి డబ్బులు చెల్లిస్తే మేము దానికి సంబందించిన ఖర్చు వివరాలు అందిస్తే మంజూరు చేస్తారని చెప్పారు. మీరు పంచాయతీ తరుపున చెల్లించక లేక పోతే మేము ఏమి చేయ్యలేమని అన్నారు. వ్యవసాయపై చర్చకు రాగా రాఇయతీపై ఎరువులు ఇస్తున్నారా అంటు యంపిపి ప్రశ్నించారు.అలాగే యూరియా కోరత బాగ ఉందని చెప్పారు. దీనికి స్పందించిన ఎఓ నిరంజన్ మాట్లాడుతూ త్వరలోనే రైతు భరోసా కేంద్రాలకు ఎరువులు సరఫరా అవుతాయని చెప్పారు.ఈకార్యక్రమంలో ఈఓపిఅర్డి రాదికారెడ్డి, తహశీలుదారు ప్రవాన్‌కుమారరెడ్డి ఇతర శాఖల అదికారులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలి - సిపిఐ

**ఆత్మకూరు, సెప్టెంబర్04,ప్రభాతవార్త:**

ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలను తగ్గించే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆత్మకూరు సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్ డిమాండ్ చేశారు. బుదవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రంను డిప్యూటి తహశీల్దార్ మనోహార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర ధరలు అధికం కావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. బియ్యం, కందిపప్పు, పెట్రోలు, డీజల్, వంటగ్యాస్‌ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే వెనకి తీసుకోవాలన్నారు. అధిక వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వరద నీటిలో అన్ని కోల్పోయి నిశాహయక స్థితిలో ఉన్న ప్రజా సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించే విదంగా ముందుకు రావాలని అన్నారు. మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలలో ప్రజలపై అనేక బారాలు మోపి ఇబ్బందులకు గురి చేసే విదంగా ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కేరళలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి ఉండి ప్రజలకు సబ్సీడిలో నిత్యావసర ధరలకు అందిస్తున్నారని గుర్తు చేశారు. అదేతరహాలో ఆంధ్రప్రదేశ్‌లో 16రకాల వస్తువులను అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబపక్రుద్దిన్, నాయకులు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి హమాలీ యూనియన్ నాయకులు చాంద్‌బాష, లాలు, మహిళ సంఘం జిల్లా నాయకురాలు స్వాతి, పుల్లయ్య, రసూల్, షేక్షావలి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్04,ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి,దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,పలురకాల ఫలోదకాలతోనూ,గంధోదకం, భస్మోదకం,పుష్పోదకం,బిల్వోదకం,హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌లపై పనిభారం తగ్గించాలి

**మంత్రాలయం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌లపై పనిభారం తగ్గించాలని మండలంలోని వెల్ఫేర్ అసిస్ట్ంట్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మాపై పనిఒత్తిడి తగ్గించాలని కోరుతూ ఎంపిడిఓ మణిమంజరి,ఎంఈఓలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని మరుగుదొడ్ల సంరక్షణ బాధ్యత మాకు అప్పగించారన్నారు.గతంలో ఈ బాధ్యతలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.ఉపాధ్యాయులు తమకు ఈ బాధ్యతలు అవమానకరంగా ఉన్నాయని వారు ఈవిధులనుండి తప్పుకున్నారన్నారు.వారంలో రెండురోజులు పాఠశాలల్లోని మరుగుదొడ్ల ఫోటోలను తీసి వాటిని అప్‌లోడ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మాపై ఉంచిందన్నారు.ఇప్పటికే అనేక రాకలుగా ప్రభుత్వానికి తాముసేవలు చేస్తున్నామని కావున ఈ విధులు మాపై అధికభారం అవుతున్నందున ఈ విధులనుండి మమ్మును తప్పించాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌లు విశ్వనాథ్,వెంకటేష్, లక్ష్మణ్ణ,ప్రసాద్,ప్రకాష్,శ్రావణి,అనిత,సరస్వతి,కళ్యాణి,రాధ,నాగలలిత,ఇంద్రజ,లక్ష్మి,ప్రమీల,భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎండి ఫిరోజ్ పుట్టిన రోజు సంధర్భంగా రక్తదానం



**నంద్యాల,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పుట్టిన రోజు సంధర్భంగా ఆయన అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. బుధవారం ఎన్.టి.ఆర్.షాధిఖానా నందు నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వద్ద 38వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రక్తదానం చేయడం వలన ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని, రక్తంం ఇవ్వడం వలన ఆరోగ్యానికి కాపాడుకోవచ్చునన్నారు. 15 సార్లు రక్తదానం చేసిన వేణుగోపాల్‌ను ఆయన అభినంధించారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్04,ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

**ఆలూరు రూరల్, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** ఆలూరు మండలం ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామూల్ విడుదల చేశారు. అందులో ఆలూరు మండలం మొలగవెల్లి ఎంపిపి పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఆలూరు మెయిన్ స్కూల్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న మంజుల, అరికెర డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో పీజీటీ తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న నరసింహులు ఎంపికయ్యారు. వీరు గురువారం జిల్లా కేంద్రంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికావ వ్వడం ఆనందంగా ఉందన్నారు. వీరికి ఎస్టీయు నాయకులు అభినందనలు తెలిపారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఏవరైనా ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రతే్యక శ్రద్దతో ఉండాలని వైద్యాధికారి మహమ్మద్ బేగ్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈవైద్యశిబిరం ద్వారా దగ్గు, జ్వరం, మలేరియా, టైఫాయిడ్, ఒంటి నొప్పులు, బిపి, షుగర్ వంటి వా్యధులకు పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటాయని అందువల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని వ్యాదులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల తప్పక జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యాధులు సోకిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ద ఎంతో అవసరం అన్నారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసి భోజనాన్ని, పౌష్టికాహారాన్ని అందించాన్నారు. అదేవిధంగా చెరువును అనుకొని ఉన్న చేతిపంపుల్లో నీటిని మినరల్ వాటర్ ప్లాంట్ నీటిని పరీక్షించేందుకు శాంపిల్ సేకరించామని చెప్పారు. అంతకు మునుపు అయా వా్యధులకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో హెల్ అసిస్టెంట్ శ్రీరాములు, ఎఎన్ఎం సరితా, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## డొక్కా సీతమ్మ భోజనం పథకంపై అవగాహన కార్యక్రమం

**నందవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల్లో అందించే డొక్కా సీతమ్మ భోజన పథకంలో మార్పుల గురించి ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లు, వేల్ఫేర్ అసిస్ట్ంట్ వంట చేయువారికి అవగాహన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంఈఓ రామాంజనేయులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధికారి దశరథరామయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యాధికారులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా అందించే డొక్కా సీతమ్మ భోజనపథకంలో మార్పులు కావాలనుకుంటే మీ యొక్క అభిప్రాయాలను అధికారులకు తెలియజేయాలన్నారు. పాఠశాలలో వంట చేయు ప్రతిఒక్కరు కూరగాయాల ఆకుకూరలు నాణ్యమైన సేకరించే వండే సమయంలో వాటిని శుభ్రపరిచి ఉండాలన్నారు. ప్రతివారంలో రెండుసార్లు స్కూళ్ళను విద్యాకమిటీ చైర్మన్లు, వేల్ఫేర్ అసిస్టెంట్‌లు సందర్శించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 రఘునాధ్, ప్రధానోపాధ్యాయులు, వేల్ఫేర్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నేలమట్టమైన మొక్కజొన్న పంట

**–ఆందోళనలో రైతన్నలు**

**కొత్తపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** అతివృష్టి అనావృష్టి వల్ల రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కురిసిన అకాల వర్షంతో పంటలు నీట మునిగి నేలమట్టమై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొత్తపల్లిలో వేల హెక్టార్‌లలో వివిధ పంటలు సాగుచేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సుమారు



3200 హెక్టార్‌లలో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాధమిక అంచనా వేసినట్లు ఏఓ మహేష్ తెలిపారు. మొక్కన్న జొన్న పంట అధికంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. శివపురం, దుద్యాల, బావాపురం గ్రామాల్లో జడ్‌వారిపల్లి గ్రామసమీపంలో మొక్కజొన్న పంట నేలకూలింది. దీంతో విత్తనాలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గువ్వలకుంట్ల పొలిమేరలో వరిపంట నీటమునిగి దెబ్బతినింది. అధికారులు స్పందించి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని నగర పాలక సంస్థ కార్యాలయ మేనేజరు ఎన్ చిన్నరాముడు సూచించారు. బుధవారం 125,126,130వ సచివాలయాలను మేనేజరు అకస్మికంగా తనిఖీ చేశారు. అయా సచివాలయాల్లో హాజరు, మూమెంట్ దస్త్రాలను పరిశీలించారు. ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండరాదని, ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహారించాలని సూచించారు.

## సి.ఐ.ని కలిసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** స్థానిక సర్కిల్ కార్యాలయంలో రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం ను నందికొట్కూరు కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ నెల 7వ తేదీ నుండి జరిగే గణేష్ ఉత్సవాలకు సహాకరించాలని కమిటి సభ్యులు కోరారు. అందరు కలిసి మెలిసి ప్రశాంతమైన వాతావరణలో భక్తిశ్రద్దలతో పండుగ వేడుకలను పట్టణంతో పాటు అన్ని గ్రామాలలో ప్రశాంతంగా జరుపు కోవాలని సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుప్రకాష్‌రెడ్డి, బద్దుల శ్రీధర్, శ్రీకాంత్‌గౌడ్, దేశెట్టిశ్రీను,గూడూరు రవికుమార్‌రెడ్డి, ఆరుద్రస్వామి, వెంకట్, శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా వనమహోత్సవం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఏ క్యాంపు నందు వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మైపర్ ఎన్ఎస్ఎస్ అధ్వరంలో ఏ క్యాంపు నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో డా.జే రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డా.ఎం రాజ్‌కుమార్, రఘువీర్ ఇతర అధ్యాపకులు విద్యార్తులు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## పోషకాహారంతో రక్తహీనత దూరం

**వెల్దుర్తి, సెప్టెంబర్4,ప్రభాతవార్త**

పోషకాహారంతో రక్తహీనత దూరం చేసుకోవచ్చని ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్టు అధికారులు తెలిపారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 2,6,7,10వ అంగన్‌వాడీ కేంద్రాల అంగన్‌వాడీటీచర్లు,బాలింతలు,గర్భిణీలు 2వ అంగన్‌వాడీ కేంద్రంలో,చెరుకులపాడు,కొసనాపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషకాహార మహోత్సవాల కార్యక్రమం సిడిపిఓ లూక్, సెక్టార్ సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.పోషకాహారం,చిరుధాన్యాలపై వారికి అవగాహన కల్పించారు.వీటితో పాటు ఐరన్‌కు సంబంధించి బెల్లం,నువ్వులు,ఆకుకూరలు ఆహారంలో ఎకు్కవగా ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ పౌష్టికాహారంతో బాలింత మరణాలు, శిశుమరణాలు అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.కరుణాకర్,అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి,షమీన,సుజాత,షబానా,మహిళా పోలీసులు సుహాసిని,మమత,పార్వతి, అనంతమ్మ, సుమలత,నిర్మలాదేవి,ఏఎన్ఎంలు రంగవల్లి ,అన్నపూర్ణ,అంగన్‌వాడీ హెల్పర్ బజారమ్మ,మల్లమ్మ గర్భిణీలు,చిన్నపిల్లలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు తప్పనిసరి

కొత్తపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: గ్రామాల్లో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ ఎం కేశవ బుధవారం తెలిపారు. మండలంలోని ఈనెల 7న వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలంటే మీసేవాలో సింగిల్ విండో సిస్టం ద్వారా అన్‌లైన్ చలాన కట్టి పోలీస్‌స్టేషన్‌లో అనుమతి పొందాలని తెలిపారు. వినాయక విగ్రహాల వద్ద అల్లర్లు, ఘర్షణలు జరగకుండా అందరు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. విగ్రహాల వద్ద భద్రత కమిటీ సభ్యులదే అని వివరించారు.

## మెను ప్రకారం రుచికరమైన బోజనం అందించాలి

**ఆత్మకూరు,సెప్టెంబర్04,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకాని విద్యార్థులకు మెను ప్రకారం అందించాలని మండల అభివృద్ధి అధికారి మోహాన్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథామిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, బోజనం రుచికరంగా ఉందని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెను ప్రకారం నాణ్యమైన బోజనంను విద్యార్థులకు ప్రతిరోజు అందించాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను బోదించాలన్నారు. పాఠశాల ఆవరణంను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాఠశాల సిబ్బందికి తగు సూచనాలు చేశారు. ఈయన వెంటా ఈఓఆర్‌డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అమీర్, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఆరేళ్లుగా నిల్చిన కు.ని ఆపరేషన్లు

**- అందుబాటులో ఉండని డాక్టర్లు**
**- వైద్యం అందక రోగుల పాట్లు**

**గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గత ఆరేళ్ల నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిల్చి పోయ్యాయి. కు.ని ఆపరేషన్లు చేసే డాక్టర్ లేక పోవడంతో ఇక్కడ ఆపరేషన్లు నిల్చి పోయ్యాయని రోగులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్లతో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా విధులకు తరుచూ గైర్హాజరు కావడంతో రోగులకు ప్రాథమిక వైద్యం కూడా అందని దుస్థితి నెలకొనడం శోచనీయం. ప్రతి రోజు వైద్య కేంద్రంకు వచ్చే రోగులకు ఇక్కడ వైద్యం అందక పడరాని పాట్లు పడుతున్నారు. పేరుకే ఇక్కడ 24 గంటల పాటు వైద్యం అందిస్తామని గోడలపై రాతలు రాశారు కానీ ఆచరణలో రాత్రి వేళల్లో వైద్యం ఇక్కడ అందని ద్రాక్షగా మారిందనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అంతే గాక ఆసుపత్రిలో పలురకాల వ్యాధులపై చికిత్సల కోసం వచ్చే రోగులకు రక్త పరీక్షల సదుపాయం కూడా లేదని వారు వాపోతున్నారు. దీంతో కు.ని ఆపరేషన్లు కోసం గూడూరు మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చే వారికి ఇక్కడ ఆపరేషన్ల సదుపాయం లేక పోవడంతో వారంతా వెనుతిరిగి పోతున్నారు. ఇదే ఆపరేషన్ల కోసం జిల్లా కేం ద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. కు.ని ఆపరేషన్లు చేసుకునే వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సదుపాయాలను కూడా గూడూరు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పొందలేక పోతున్నారు. ఇక్కడ ఉన్న వైద్యాధికారి డా. నాగప్రసాద్ కేవలం ప్రాథమిక ఆరోగ్య సేవలనే అందిస్తున్నారు తప్ప కు.ని ఆపరేషన్లు చేసే వైద్యులు లేక పోవడం గమనార్హం. దీంతో ఆరోగ్య కేంద్రంలో కు.ని ఆపరేషన్లు చేసేందుకు అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ వీటికి సంబంధించిన వైద్యులు లేని కారణంగా కు.ని ఆపరేషన్లు నిల్చి పోయ్యాయి. ప్రభుత్వ వైద్య కేంద్రంలో కు.ని ఆపరేషన్ల నిల్చి పోవడంతో రోగులు అధిక ఖర్చులు భరించి కార్పోరేట్ వైద్య రంగాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఈ విషయ ంపై అనేక సార్లు జిల్లా వైద్యాదికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదు. కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలల్లో వారానికి ఒక సారి తప్పని సరిగా కు.ని ఆపరేషన్లు చేయాలని, అంతే గాక కు.ని ఆపరేషన్లపై ఆరోగ్య కేంద్రాలకు ప్రత్యేక టార్గెట్ ఇస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం గూడూరులో పది పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసింది కానీ ఇక్కడ రోగులకు అవసరమయ్యే వైద్య సౌకర్యాలు లేక పోవడం శోచనీయం. పాలక ప్రభుత్వాలు అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మండల కేంద్రాలల్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాలల్లో ప్రజలకు అవసరమయ్యే వైద్య సేవలను కల్పించడంతో ఘోరంగా విఫలమైందనడానికి నిదర్శనగా గూడూరు ఆరోగ్య కేంద్రం నిల్చిందని చెప్పకతప్పదు.




## విద్యార్థులు గురువులను గౌరవించాలి

**- లయన్స్ క్లబ్, అవోపా, వామ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** ఆదోని లయన్స్ క్లబ్, అవోపా, వామ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక సాయిభారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి విద్యార్థులు వ్యాసాలు రాశారు. ఇందులో ఎంపికైన మొదటి ముగ్గురికి బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఎందరినో విద్యార్థులను ప్రయోజకులను చేసే గొప్ప అవకాశం ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. అలాంటి ఉపాధ్యాయులను ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా, సభ్యులు వన్నపరాజు, అవోపా సభ్యులు వెంకటేశ్వర్లు, రఘు, మమతాశ్రీ, అనూష, అరుణ, పాఠశాల కరస్పాండెంట్ దుర్గేష్ వాల్మీకి, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## పద్మవ్యూహంలో చిక్కుకున్న ఎమ్మెల్యే

**- అభివృద్ధి చేయకుండా కాలం వెల్లదీస్తున్న ఎమ్మెల్యే**
**- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి ఆరోపణ**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** పద్మవ్యూహంలో చిక్కుకున్న ఎమ్మెల్యే పార్థసారథికి శకునిలాంటి వారిని చేరదీసి అక్కున చేర్చుకుని రాజకీయ పతనానికి దగ్గరవుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి ఆరోపించారు.ఈ మేరకు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదోని అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తేలేక ఎమ్మెల్యే చేతులెత్తేశాడన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎలాంటి ప్రనాళికలు రచించలేక విఫలమయ్యాడన్నారు. మాటలగారిడీ తప్పా చేతల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. అనవసర విషయాల్లో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని కాలం వెళ్లదీస్తున్నాడన్నారు. ఆదోనిలో ఐటీఐ కళాశాల, బైపాస్ రోడ్డు నిర్మాణం, మెడికల్ కాలేజీ నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం, ఏరియా ఆస్పత్రి, స్త్రీల పిల్లల ఆస్పత్రి, అభివృద్ధి, 10 వేల మంది పేదలకు ఇంటి ప్లాట్లు మంజూరు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పార్థసారథికి చరమగీతం ప్రజలు పాడతారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చేయడంలో ఎమ్మెల్యే పార్థసారథి నూటికి నూరు శాతం విఫలమయ్యాడన్నారు.

## కౌతాళం మండల జేఏసీ కమిటీ ఎన్నిక




**కౌతాళం అర్బన్, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** కౌతాళం మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు సీఆర్‌ఎంటీలు, డీటీపీలు, అకౌంటెంట్, ఐఈఆర్‌ఐ, కేజీబీవీ ఎస్‌ఓ, సీఆర్‌టీలు, మెసెంటర్‌లు కలిసి జేఏసీ కమిటీని జిల్లా జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో మండలాధ్యక్షులుగా వై.రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఎం.మాబాషా, చిన్నఉసేనమ్మ, ప్రధాన కార్యదర్శిగా రమేష్, జాయింట్ ట్రెజరర్‌గా రామన్న, జేఏసీ జాయింట్ సభ్యులుగా వరదరాజులు, హైమావతి, కేజీబీవీ ఎస్‌ఓ పుష్పావతి, ఎస్.షాబానా, సాయికుమార్‌లు ఉన్నారు. వీరు హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని తీర్మానం చేసుకున్నారు.

## నేడు వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంపై అధికారులతో సమావేశం

**పగిడ్యాల, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** పగిడ్యాల మండల పరిధిలోని వివిధగ్రామాలలో వినాయకచవితి పండుగ సందర్భంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులతో గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల తహశీల్దార్, స్టేషన్ హౌస్ అధికారి, వైద్యాధికారి, సిబ్బంది, ఇంజనీర్‌విద్యుత్ శాఖ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదరు ్శలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటరమణతెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమావేశంలో విగ్రహాల మండపాలు, నిమజ్జనం చేయు ఘాట్లవద్ద పారిశుధ్యం, పోలీస్ బందోబస్తుఏర్పాటు చేయుట మొదలగు విషయాలపై చర్చించుటకు సంబంధితాధికారులతో గురువారం ఉదయం 11.30గంటలకు మండల అభివృద్ధి కార్యాలయ సమావేశభవనములో ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరుకావాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ కోరారు.

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



**గడివేముల, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** గడివేములలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ఉపాధ్యాయ దినోత్సవం రోజున బహుమతులను అందిస్తామని ఎంఈఓ విమల వసుంధరదేవి తెలిపారు.

## దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించిన ఏడీఏ



**గడివేముల, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామంలో దెబ్బతిన్న మినుము పంటలను బుధవారం ఏడీఏ రాజశేఖర్ పరిశీలించారు. పంటల నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పంట దాదాపు 300 ఎకరాల్లో నష్టపోయిందని ప్రాథమిక సమాచారం ఉందని, ఒకటి రెండు రోజుల్లో పొలాలు ఆరిన వెంటనే ప్రతి పొలాన్ని తమ సిబ్బంది సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## చిరుధాన్యాలతో అధిక పౌష్టికాహారం



**ఖగ్గల్లు(మంత్రాలయం), సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** చిరుధాన్యాలతో బాలింతలకు,తల్లులకు. పిల్లలకు అధిక పౌష్టికాహారం లభిస్తుందని ఎంఎల్‌హెచ్‌పి శివజ్యోతి అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఖగ్గల్లు గ్రామంలో పౌష్టికాహార పక్షోత ్సవం కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,చిన్నపిల్లలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు.ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలద్వారా అందిస్తున్న పౌష్టికాహారాలైన పాలు,గుడ్లను తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.అంగన్‌వాడి టీచర్ జానకి,ఆశావర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

**ఆదోనిలీగల్, సెప్టెంబర్04, ప్రభాతవర్వాత;** ఆదోని ఆర్టీసీ కార్యాలయంలో అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు డిపో ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డిపో యూనియన్ అధ్యక్షులు ఆరోగ్యప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిబాబు, బ్యారేజీ సెక్రటరీ షరీఫ్ మాట్లాడారు. డిపోలో డ్రైవర్‌గా పనిచేసిన పి.ఎ.బాషా పదవీ విరమణ గావించాడన్నారు. తనకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల కోసం ఆఫీసు చుట్టూ ఆరు నెలలుగా ప్రదక్షిణలు చేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. దీంతో పీఏ బాషా అనారోగ్యాల కారణంగా బుధవారం మృతిచెందాడన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా డిపో ముందు ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. బాషా మృతికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్‌సాహెబ్, ఎజాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడాలి..!

**:- టిడిపి సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున**



**ఆలూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడాలని ఆలూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్యని కోరారు. బుధవారం పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్యను టిడిపి సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లార్తి మల్లికార్జున మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రలను అదుపులో ఉంచాలన్నారు. గతంలో టిడిపి కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను మాఫీ చేయాలని ఆయన కోరారు. ఇందుకు డిఎస్పీ వెంకటరామయ్య సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## పత్తికొండ డిఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**హొళగుంద, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** పత్తికొండ డిఎస్పీగా నూతనంగా భాద్యతలు చేపట్టిన వెంకటరామయ్యను ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు లక్ష్మినారాయణ,ఎమ్మార్పీఎస్ తాలుక ఉపాధ్యక్షులు ఎల్లార్తి మహేష్,పత్తికొండ డివిజన్ అధ్యక్షులు ఎల్లప్ప,ఆలూరు తాలుక అధ్యక్షులు కత్తి రామాంజనేయులు,కాంగ్రెస్ పార్టీ దేవనకొండ మండల అధ్యక్షుడు వెంకప్ప,బాపురం శేషు,అర్థగేరి సుంకప్ప,చంద్రశేఖర్,వాల్మీకి నాయకులు దేగులపాడు మంజునాథ్,ఖాజీపురం రాంబాబు,నారాయణలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు తాలుకలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలన్నారు. తాలుకలో మట్కా,పేకాట,అక్రమ మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు.

## బిసి నాగరాజుకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

**మంత్రాలయం, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** వికలాంగుల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు బిసి నాగరాజుకు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మెన్‌అనే నామినేటెడ్ పదవిని ఇవ్వాలని వికలాంగుల సంఘం కన్వీనర్ విజయ్,కో-కన్వీనర్ ఎర్రిస్వామిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం వారు మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వికలాంగుల సమాజ సంక్షేమాభివృద్ధి,హక్కులు,చట్టాలు,రాయితీలు,రిజర్వేషన్‌లు సాధనకోసం గత ఎన్నో సంవత ్సరాలుగా ఉద్యమాలు చేస్తూ అనేకమంది వికలాంగులకు చేయూతనిస్తూ అటు ప్రభుత్వానికి ఇటు వికలాంగులకు ఓ వారధిలా నిలిచిన వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు బిసి నాగరాజుకు నామినేటెడ్ పదవి కల్పించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వక్తలు భీమేష్,రాజేష్,సురేష్, బంగారప్ప,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న నిత్యావసర ధరలను తగ్గించాలి..!

**దేవనకొండ, సెప్టెంబరు 4,ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని,వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని,అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డు ఇవ్వాలని, కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించి సామాన ,పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపుకై ఈ నెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కండప్ప,పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ,ప్రజాసంఘాల నాయకులు వీరాంజనేయులు,నరసింహ,శ్రీను,కోదండ,నరేష్,మహబూబ్,రమేష్,నాయుడు, లోకేష్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ పాఠశాలలో విద్యావాలంటీర్లను నియమించాలి

**ఆదోని రూరల్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త**

మండల పరిధిలోని ధణాపురం గ్రామంలో ప్రైమరీ పాఠశాలలో విద్యావాలంటీర్లను నియమించాలని డిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ డిమాండ్ చేశారు. డిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ ధణాపురం గ్రామంలో 200మంది విద్యార్థులు ఉంటే ఇద్దరే టీచర్లు ఉండటం చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆదోని పరిసర గ్రామాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని లేదా విద్యార్థులకు న్యాయం జరగాలంటే విద్యా వాలంటీర్లను తక్షణమే నియమించాలన్నారు. పల్లెల్లో వందలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులకు ఏవిధంగా చదువు అందిస్తారన్నారు. తక్షణమే విద్యావాలంటీర్లను నియమించాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఉపాధ్యాయులను నియమిస్తామని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు.

## డీయస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**హాలహర్వి, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** పత్తికొండ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వెంకటరామయ్యను బుధవారం హాలహర్వి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ, కత్తి రామాంజనేయులు, గూళ్యం యల్లప్ప, మోషి తదితరులు కలిశారు. డీయస్పీకి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం

**- ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి యస్.షాబీర్‌బాషా**

**కౌతాళం అర్బన్, సెప్టెంబర్04, ప్రభాతవార్త;** విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి యస్.షాబీర్‌బాషా, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్‌ఎఫ్ మండల జనరల్‌బాడీ సమావేశాన్ని బుధవారం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వీరేష అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌతాళం మండలంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందన్నారు. వర్షాలు కురిస్తే ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. వెనకబడిన మండలంలో ఒక ప్రభుత్వ హాస్టల్ కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీసీ, ఎస్సీ హాస్టళ్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత చదువులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీగోడ లేదని, వెంటనే ప్రహరీగోడను ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ పరిరక్షణకు, ప్రయివేట్, కార్పొరేట్ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల ఏఐఎస్‌ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో మండల నూతన అధ్యక్షులుగా సాయివర్మ, ఉపాధ్యక్షులుగా గంగారాం, మంజునాథ్, ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శిగా హనుమేష్, సహాయ కార్యదర్శులుగా ఖాదర్, ఆంజనేయులు, మహేష్తఓ పాటు మొత్తం 19 మందిని కార్యవర్గ సభ్యులుగా, 29 మందిని సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మంజునాథ్, గురు, ఉపేంద్ర, మండల నాయకులు లింగన్న, ఉమేష్, మహేష్, వీరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ఒకరు ఎంపిక

**గడివేముల, సెప్టెంబర్04, ప్రభాతవార్త;**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యేటా సెప్టెంబర్ 5న ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు గడివేముల మండలం నుంచి ఒకరు ఎంపికయ్యారు. గని గ్రామంలోని ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న జీనత్‌జహాన్ అవార్డుకు ఎంపికైనట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో తెలిపారు.

## చేయిచేయి కలిపి వరద భాదితులను ఆదుకోవాలి..!

**- హొళగుంద మండల ప్రజల విన్నపం**

**హొళగుంద, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** చేయిచేయి కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరద భాదితులను ఆదుకోవాలని హొళగుంద మండల ప్రజలు శేషగిరి,షఫీవుల్లా,దుర్గాప్రసాద్,మురళీ,డాక్టర్ తిప్పయ్య,ఈసా,కూడ్లూరు ఈరప్ప,హమీద్,తోక వెంకటేష్‌లు అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్‌లో వరద భాదితుల ఆర్థిక సహాయం కోసం ప్రతి దుకాణం తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారికి తమవంతు సహాయంగా ఏ రూపంలోనైనా బియ్యం,పిండి,దుస్తులు,నగదు తదితర రూపాల్లో సహాయం చేయాలన్నారు. వరదల్లో కొట్టుమిట్టాడుతున్న వారిని మన అన్నదమ్ములుగా అనుకుని వారికి తమకు తోచినంత సహాయం చేయాలన్నారు. గత మూడు,నాలుగురోజుల నుండి నీరు,తిండి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని సోషల్ మీడియా,వార్త పత్రికల్లో చూసి ఉంటారని కావున మనవంతు భాద్యతగా సహాయాన్ని అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఆదాం,డాక్టర్ కాసీం,సిద్దార్థగౌడ్,సుభాన్,ఎస్‌కె గిరి,భాస్కర్,జాకీర్,మారెప్ప,అబ్దుల్ రహిమాన్, హనుమంతు, రామాంజి,శ్రీరంగ,మల్లికార్జున,తిక్కస్వామి,సిద్దప్ప,నతీష్,హమీద్,భాషా,నలాం,సినిమా మల్లి,ఖాదర్‌భాషా,యూసుఫ్,హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు,కండెక్టర్ల పట్ల చిన్నచూపు తగదు..!

**ఆదోని అర్బన్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త**

ఏపిఎస్‌ఆర్టీసిలో పనిచేస్తున్న డ్రైవర్లు,కండెక్టర్ల పట్ల చిన్నచూపు తగదని నేషనల్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బసవరాజు,సెక్రటరీ హరిబాబులు అన్నారు. బుధవారం యూనియన్ సభ్యుడు డ్రైవర్ పిఏ భాషా పరమపదించారు. దీంతో యూనియన్ సభ్యుడు డ్రైవర్ పిఏ భాషా ఆరు నెలల కిందట మెడికల్ అన్ ఫిట్ అయితే ఇంతవరకు అతనికి సంబంధించి రావాల్సిన బెనిఫిట్స్ రాలేదని నిరసన ధర్నా చేశారు. ఈ కార్యక్రమం డిపో అధ్యక్షులు ఆరోగ్యప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఏ భాషాకు ఇంతవరకు రావాల్సిన బెనిఫిట్స్ రాలేదని అయితే ఆఫీసు ఇంచార్జ్ ఓఆర్ గోపాల్ ఇంతవరకు స్పందించకపోవడం భాదాకరమన్నారు. తక్షణమే డ్రైవర్ పిఏ భాషాకు రావాల్సిన బెనిఫిట్స్ అందచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షరీఫ్, కథల్‌సాహెబ్ ఈజా,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగి గోకారి సాహెబ్ గుండెపోటుతో మృతి

**పగిడ్యాల, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామానికి చెందిన శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగి గోకారి సాహెబ్ (45) గుండెపోటుతో బుధవారం ఉదయం మృతి చెందారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో భార్య పాతిమాబీ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం తెలుసుకున్న శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం నాయకులు గోకారి సాహెబ్ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల రెండవ జాభితాలో గోకారి సాహెబ్ పేరు వుందనీ, ఉద్యోగం కోసం ఎదురు చూడటం జరిగిందనీ నిరుద్యోగి అబ్దుల్ రఫీ తెలిపారు. శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూసి చాలా మంది ఆర్థిక ఇబ్బందులతోపాటు అనారోగ్యాల భారిన పడి చాలా మంది మృత్యువాతన పడుతున్నారనీ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం మానవతాదృక్పథంతో ఆలోచించి ఉద్యోగావకాసాలు కల్పించాలనీ కోరుతున్నారు. గోకారి సాహెబ్ మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకుతమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

## ఆదోని సబ్ కలెక్టర్‌ను కలిసిన తహశీల్దార్



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్‌గా కొత్తగా భాద్యతలు చేపట్టిన మౌర్య భరద్వాజ్‌ను పెద్దకడుబూరు మండల తహశీల్దార్ శ్రీనాథ్ బుధవారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహేష్,ఆర్‌ఐ మహేష్,మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్మ ఉపాధ్యాయురాలుగా జయమ్మ ఎంపిక



**నందికొట్కూరు, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** డా.సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కారించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఇచ్చే అవార్డుకు పట్టణంలోని యం.పి.పి.పాఠశాల (పేట)లో పని చేస్తున్న జయమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అయ్యారని సెప్టెంబర్ 5వ తేదీన కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామి తెలిపారు. ఉపాధ్యాయురాలు జయమ్మ అంకిత భావంతో పని చేసి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ఆమె విశేషంగా కృషి చేశారని, కృషి ఫలితంగా ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డుకు ఎంపిక అయ్యారని బుధవారం ఆమెను హెచ్.ఎం. ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

**దేవనకొండ, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. బుధవారం దేవనకొండలోని జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలామంది విద్యార్థులు అర్ధాకలితో ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని తక్షణమే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దేవనకొండ మండల నూతన కమిటీని 18మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా సంతోష్,రవితేజ,ఉపాధ్యక్షులుగా రాకేష్,రంజిత్,సహాయ కార్యదర్శులుగా సిద్ధు,సాయికుమార్,శివశంకర్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## నిత్యావసర ధరలు తగ్గించాలి

**నందికొట్కూరు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువుల ధరలు ఆశానికి అంటడంతో పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వెంటనే ధరలను తగ్గించాలని సి.పి.ఐ.జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, వి.రఘురాంమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు అధ్యక్షతన కె.జి.రోడ్డుపై ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహసిల్దార్ కిషోర్‌కు సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నిత్యావసర వస్తువులైన బియ్యం, కందిపప్పు, ఆయిల్ అలాగే కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా 14రకాలైన నిత్యావసర వస్తువులను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళా సంఘం రజితమ్మ, భాను, సులోచన,ఏఐటియుసి నాయకులు వెంకటేశ్వర్లు,డేవిడ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలి

**మంత్రాలయం, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** మండలంలో ఉన్న అన్నిప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఎంపిడిఓ మణిమంజరి అన్నారు.బుధవారం స్థానిక ఎంపియుపి పాఠశాలలో మండలం లోని వంట ఏజెన్సీలు,స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మెన్‌లు,వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు.మధ్యాహ్న భోజనంపై ఎటువంటి ఫిర్యాదులు రాకూడదన్నారు.స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మెన్‌లు,వెల్ఫేర్ అసిస్టెంట్‌లు వారంలో రెండుమార్లు పాఠశాలలకు వెళ్ళి తనిఖీలు చేయాలన్నారు.నివేదిక తయారుచేసి తమకు తెలియజేయాలన్నారు.ఎవరుకూడా మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వహించరాదన్నారు.నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మొయినుద్దీన్,రాఘన్న ఎంఆర్‌సిలు బంగారప్ప,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన గురుకులం విద్యార్థినీలు

**పగిడ్యాల, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో నిర్వహించిన అట్యా పాట్యా పోటీలో నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో నిర్వహించే అట్యాపాట్యా పోటీలలో పాల్గొంటున్నరన్నారు.తృతీయ స్థానంలో నిలచిన విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, పాఠశాల అద్యాపక బృందం అభినందించారు.



